నెల్లూరి దినపత్రిక
సూర్య
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
శనివారం 20 జనవరి 2024
పేజీలు 8

# వెంకటగిరి టికెట్ "ఆనం" కేనా..!?

- ఇన్నాళ్లు ఆయన మౌనం.. ఇందుకేనా..!
- కురుగొండ్ల, మస్తాన్ యాదవులకు మొండి చెయ్యి తప్పదా.?
- చంద్రబాబు పొగడ్తల్లో ఆంతర్యం ఏమిటి.!!!
- ఇదే" గిరి" టిడిపి నేతలు గందరగోళం

నెల్లూరు ,మేజ న్యూస్ అధికార పార్టీ ఓ పక్క అభ్యర్థులను ప్రకటిస్తూ.. ఎన్నికలకు కాలు దువ్వుతుంటే.. ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ మాత్రం ఇంకా తప్పటడుగులు వేస్తూనే వస్తుంది. కాగా ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంటే.. తమ అభ్యర్థి ఎవరో అర్థం కాక తెలుగు తమ్ముళ్లు ఆందోళన చెందుతున్నారు. గత ఎన్నికల్లో కూడా టిడిపిలో ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో అప్పటికప్పుడు నియోజకవర్గాలపై పట్టు సాధించలేక అనేకమంది అభ్యర్థులు ఓటమిని మూట కట్టుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అయినా.. టిడిపి మేల్కొంటుంది.. అని ఆ పార్టీ శ్రేణులు భావించారు.. కానీ ఆ పార్టీలో ఏ మాత్రం మార్పు రాలేదు. ముఖ్యంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిస్థితి గమనిస్తే, ఎక్కడ స్పష్టత కనిపించడం లేదు.. ఆయా నియోజకవర్గాల్లో.. రోజుకో పేరు వినిపిస్తోంది. దీంతో ఆ పార్టీలో పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయి.

**- వెంకటగిరి "టికెట్టు" ఆనం కేనా..!?**

మాజీ మంత్రి, ప్రస్తుత వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి వచ్చే ఎన్నికల్లో నెల్లూరు సిటీ, లేదా వెంకటగిరి టికెట్ ను ఆశించారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఆనం ను ఆత్మకూరు నుండి పోటీ చేయాలని టిడిపి సూచించింది. కానీ దానికి సంతృప్తి చెందని రామ నారాయణ రెడ్డి గత కొంతకాలంగా మౌన దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం వెంకటగిరి లో పర్యటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆనం ను



పొగడ్తలతో ముంచెత్తారు. అలాగే రామ్నారాయణ రెడ్డి కూడా వైకాపా ప్రభుత్వంపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు సభ ఆనం కోసం ఏర్పాటు చేసిన విధంగా మారింది. సభలో ప్రస్తుతం టికెట్లు ఆశిస్తున్న కురుగొండ్ల రామకృష్ణ, మస్తాన్ యాదవ్‌ల

మిగతా 2లో

## రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నాం

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి..**



పొదలకూరు మేజర్ న్యూస్.. రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నాం అని శుక్రవారం పొదలకూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రి పాత్రికేయుల సమావేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పారదర్శకంగా అసైన్మెంట్ భూములు పంపిణీ చేశామని, ఒక్క సెంటు భూమి ఉన్న రైతుకు కూడా పూర్తిస్థాయిలో హక్కులు కల్పించి పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గం లో దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించామని,అసైన్మెంట్ భూములకు సంపూర్ణ హక్కులు కల్పించినట్లు చెప్పారు. వెంకటాచలం మండలంలో 2041 మంది రైతులకు 2193 ఎకరాలు, మనుబోలు మండలంలో 859 మంది రైతులకు 1088 ఎకరాలు, పొదలకూరు మండలంలో

మిగతా 2లో

# కెవిపి రామచంద్ర రావుకు చిరు సత్కారం

**- చిరు జ్ఞాపిక బహూకరించిన యువనేత అనిల్ కుమార్ రెడ్డి**






నెల్లూరు ,మేజర్ న్యూస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావుకు ఆ పార్టీ యువనేత సోము అనిల్ కుమార్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు యన హైదరాబాదులోని కెవిపి నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రామచంద్ర రావు కు శాలువా కప్పి, చిరు జ్ఞాపిక ఆయనకు బహుకరించారు.

సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి కెవిపి సేవలను కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కెవిపి రామచంద్రరావు ప్రభుత్వ సలహాదారునిగా పనిచేయడం జరిగిందన్నారు. ఆ సమయంలోవైయస్సార్‌కు అనేక అమూల్యమైన సలహాలను ఇచ్చి, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో కేవీపీ కృషి ఎనలేనిదని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా రామచంద్ర రావు సేవలు కాంగ్రెస్ పార్టీకి అవసరమని అనిల్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# 22న ఓటర్ల తుది జాబితా ప్రకటించాలి

**... జిల్లా కలెక్టర్ హరి నారాయణన్**







నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్) : ఈనెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణ చేసి, అదే రోజున గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారికి జాబితా అందజేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకే మీనా జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి కలెక్టర్లతో ఓటర్ల తుది జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనపై తీసుకున్న చర్యలు, పోలింగ్ సిబ్బంది డేటా బేస్, ఈసీఐ నిబంధనల ప్రకారం బదిలీలు, జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ, ఆర్వోలు ఏఆర్వోలకు శిక్షణ తదితర అంశాలపై మీనా కలెక్టర్లతో సమీక్ష చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలక్టరేట్ లోని శంకరన్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్,జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డి ఆర్ ఒ లవన్న పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎంకే మీనా జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతూ 22వ తేదీ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి తుది ఓటర్ల జాబితా హార్డ్ కాపీ తో పాటు సిడి రూపంలో అందజేయ చేయాలన్నారు. పార్టీల నుండి ,వ్యక్తుల నుండి, మీడియాలో వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఆ సమావేశంలో వారికి వివరించాలన్నారు. జీరో మరియు ఒకే డోర్ నంబర్ తో పది ఓట్లకు పైగా ఉంటే ఏ విధంగా సరి చేశారో వివరించాలన్నారు. పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న పాఠశాలలు కార్యాలయాలలో

మిగతా 2లో

# రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నాం

1939 మందికి 2910 ఎకరాలు, తోటపల్లి గూడూరు మండలంలో 215 మందికి 171 ఎకరాలు, మనుబోలు మండలంలో 391 మందికి 310 ఎకరాలు సర్వేపల్లి నియోజకవర్గం లో ఇప్పటివరకు మొత్తం 6615 ఎకరాల అసైన్మెంట్ భూములకు పట్టాలను పంపిణీ చేసి రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించినట్లు చెప్పారు. మరో వెయ్యి ఎకరాలకు త్వరలో పట్టాలు అందజేస్తామని మంత్రి వెల్లడించారు. అసైన్మెంట్ భూములు అనేవి రెండు రకాలని, తరతరాలుగా ప్రభుత్వ భూమిని అనుభవిస్తున్న వారికి పట్టాలివ్వడం ఒక పద్ధతి, గతంలో పట్టాలు పొంది పి ఓ టి కింద చేతులు మారడం, అటువంటి భూములను అనుభవిస్తున్న వారికి నోటీసులు ఇచ్చి ప్రభుత్వ భూమి గా మార్చి .... ఎటువంటి వివాదాలు లేకపోతే ఆ భూమిని అనుభవిస్తున్న వారికి హక్కులు కల్పించడం మరో పద్ధతిగా మంత్రి చెప్పారు. కొంతమంది వాస్తవాలు తెలుసుకోకుండా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, సమాచార హక్కు చట్టం కింద సేకరించిన పూర్తి భూముల సమాచారాన్ని మంత్రి మీడియా ఎదుట వెల్లడించారు. ఎక్కడా పొరపాట్లు లేకుండా అర్హులైన ప్రతి ఒక్క రైతుకు హక్కులు కల్పిస్తూ పట్టాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో రెవెన్యూ సమస్యలపై పుంకాను పుంకాలుగా అర్జీలు వచ్చేవని, ప్రస్తుతం అర్జీలు చాలావరకు తగ్గాయని, సమస్యల పరిష్కారానికి ఇది నిదర్శనంగా మంత్రి చెప్పారు. క్షేత్రస్థాయిలో అసైన్మెంట్ భూములకు సంబంధించి అర్హులందరికీ పట్టాలు మంజూరు చేశామని, ఇంకా గుర్తించిన వారికి కూడా త్వరలో మరో వెయ్యి పట్టాలను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ముగిసిన ఆడుదాంఆంధ్రా పోటీలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటలపోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఎండివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో సచివాలయస్థాయి, మండల స్థాయి పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈనెల10వతేదీ ప్రారంభమైన మండల స్థాయి క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డి, వాలీబాల్ పోటీలు ముగిశాయి. 19సచివాలయల క్రీడాకారులు ఈపోటీల్లో పాల్గొన్నారు. శుక్రవారం ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలు ప్రారంభించగా సాయంత్రానికి ముగిశాయి. ఈ మండల స్థాయిలో విజేతలుగా నిలిచేవారు నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొనేలా ఎంపికయ్యారని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. పురుషుల జట్టుల్లో అధికంగా ఆత్మకూరు అర్బన్‌నుండి, మహిళల విభాగంలో అధికంగా ఆత్మకూరు రూరల్‌నుండి పాల్గొని విజయం సాధించి విజేతలుగా నిలిచారని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ఈపోటీలకు సహకరించిన



అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పి.డిలు పి.తిరుపతయ్య, వెంకటకృష్ణయ్య, షరీఫ్, సురేష్, క్రీడాకారులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి -యుటిఎఫ్






**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరులో బకాలయిలను ప్రభుత్వం చెల్లించనందుకు వ్యతిరేకంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పెద్దఎత్తున యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు ఈర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించి కదంతొక్కారు. ఉపాధ్యాయులతోపాటు విశ్రాంత ఉద్యోగులు కూడా పాల్గొన్నారు. మున్సిపల్‌బస్టాండులోని అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.గంగాధరం మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్, ఏపిజిఎల్ఐ తదితర పెండింగ్‌లో ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించకుంటే తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల కక్షసాధింపు ధోరణి విడనాడాలని, ఉద్యోగులు దాచుకున్న పిఎఫ్, ఏపిజిఎల్ తదితర పథకాల నగదు బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శివకుమార్, ఖాదర్‌బాషా, మహిళావిభాగం నాయకులు ఎస్.వి.ప్రసూన, పి.రజనీప్రియ, పలువురు నాయకులు, కార్యకర్తలు, రిటైర్ట్ టీచర్ లక్కు కృష్ణప్రసాద్,విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కానూరులో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

### తల్వాయిపాడులో

### జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కానూరు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమంను ఎంపిడిఓ కె సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట డెవలప్మెంట్ డివిజన్ అధికారి శేషయ్య విచ్చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కు ఆదర్శం అని తెలిపారు. మొట్ట మొదటి సారిగా,రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి,అవసరమైన వారందరికీవైద్యం అందించడం అద్భుతమైన కార్యక్రమం అన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మెరుగైన ఆరోగ్య, వైద్య పరీక్షలను నిర్వహించి,మందులను ఉచితం గా అందజేసి, మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర ఆసుపత్రలకు రెఫెర్ చేయడం జరుగు తుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటి వద్దకే వైద్యాన్ని అందించేందుకు ఈ వినూత్న కార్య క్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం గర్వించదగ్గ విషయమని



తెలిపారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇప్ప టికే వైద్యాన్ని ప్రజల వద్దకు చేర్చిన ముఖ్యమంత్రి, ఆరోగ్యసురక్ష ద్వారా స్పెషలిస్టు సేవలను సైతం గ్రామాల్లోకి తెచ్చారన్నారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ, 108 ద్వారా వైద్యాన్ని పేదప్రజలకు అందించారని తెలిపారు,ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దానిని రెండింతలుగా చేసి ప్రజలకు సేవలు చేస్తున్నారని తెలిపారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీహరి , చెంబేడు పి.హెచ్.సి డాక్టర్ పోలంరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

# వెంకటగిరి టికెట్ "ఆనం" కేనా..!?

ఊసే లేకపోవడం విమర్శలకు దారి తీసింది. దీంతో ఆనం రామనారాయణ రెడ్డికి వెంకటగిరి టికెట్ ఇస్తున్నారా అన్న అనుమానాలు టిడిపి శ్రేణుల్లో వ్యక్తం అయ్యాయి.

**– కురుగొండ్ల, మస్తాన్ యాదవులకు మొండి చెయ్యి తప్పదా..?**

వెంకటగిరి నియోజకవర్గం పై మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, డాక్టర్ మస్తాన్ యాదవులు ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఎవరి దారిలో వారు టికెట్ నాకే అంటే.. నాకే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. వెంకటగిరి టిడిపిలో రెండు వర్గాలుగా విడిపోయి అటు ప్రజలను కార్యకర్తలను గందరగోళానికి గురి చేస్తున్నారు.

అప్పుడప్పుడు ఫ్లెక్సీల ఏర్పాట్లలో కూడా విభేదాలు తలెత్తయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు పర్యటన ఆసక్తిని రేపింది. కచ్చితంగా వెంకటగిరి అభ్యర్థిని ప్రకటిస్తారని ఆయనేతల భావించినప్పటికీ.. అలాంటి ప్రస్థానమే లేకపోవడం తో ఆ ఇద్దరికీ మొండి చెయ్యి తప్పదా అన్న అనుమానాలు కార్యకర్తల్లో తలెత్తాయి. మరి అభ్యర్థి ప్రకటన విషయంలో మరింత జాప్యం జరిగితే వెంకటగిరిలో ఘోరంగా పార్టీ దెబ్బతినే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## 22న ఓటర్ల తుది జాబితా ప్రకటించాలి

మౌలిక సదుపాయాలు లేని చోట త్రాగునీరు ,టాయిలెట్స్, విద్యుత్ ,లైట్స్, ఫ్యాన్లు, రాంపుల సౌకర్యం ఈనెల 31 వ తేదీన నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలి**

ఈనెల 25వ తేదీన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో నిర్వహించి ఓటర్ల ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. అలాగే అన్ని కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించి యువత చేత ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఏ ఎస్ రాజు, ఎన్ఐసి అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని కాదు

## ఆశయాలను కొనసాగించండి.

## అంగన్వాడీ కార్యకర్తల ఆక్రోశం.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరసన దీక్షలు 39వ రోజుకు చేరిన సందర్భంగా నాయుడుపేట పట్టణంలో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు.నాయుడుపేట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద దీక్షలో ఉన్న అంగన్వాడీలు ఈరోజు దీక్ష శిబిరం నుండి కొంతమంది అంగన్వాడీలు సిఐటియు నాయకులు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్టు ఎన్ శ్యామలమ్మ, సిఐటియు నాయకులు శివకవి ముకుంద మాట్లాడుతూ ఈరోజు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నారనీ, విగ్రహాలను ప్రతిష్టించడమే కాక అంబేద్కర్ ఆశయాలు అమలు చేయాలని, 1951న మహిళలకు ప్రత్యేక హక్కుల కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మహనీయుడు డి ఆర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నారు కాబట్టి ఇప్పటికైనా అంగనవాడి మహిళలకు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షులు సంధ్య, కళావతి, రూప, నాగమ్మ, వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో టీడీపీ నాయకుడి మృతి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండలంలోని జీ.చెరువుపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు అనంతరాజు శ్రీనివాసరాజు శుక్రవారం ఆనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెం కటరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న. టీడీపీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు రూ.10 వేలు, మన్నేటి వెంకటరెడ్డి రూ.15 వేలు మట్టి ఖర్చుల కింద కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు. మన ఫౌం డేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవడంతోపాటు అతని కుమారుడు చదువుకు నేందుకు పూర్తి సహాయసహకారాలు అందజేస్తామన్నారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ కప్పా శ్రీనివాసులు. టీడీపీనాయకులు బొజ్జ నరసింహులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ని కలిసిన జనసేన నాయకులు గునుకుల కిషోర్,ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ భాయ్



**నెల్లూరు మేజర్ న్యూస్** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది కోలుకుని ఇంటికి తిరిగివచ్చిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ , కృష్ణ చైతన్య విద్యా సంస్థల అధినేత,రెడ్ క్రాస్ ఛైర్మన్ పార్టీలకతీతంగా మంచి మనిషి,సేవా తత్పరుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారిని కలిసి పరామర్శించడం జరిగింది ప్రమాదం జరిగిన మరుసటి రోజు తెల్లవారుజాము నుంచి వందలాది ఫోన్స్ కాల్స్, మా సార్ ని మీరు కాపాడారు,ఆయన మాకు ఎంతో సహాయం చేశారని ఎంతో మంది ప్రసంశించి అభినందనలు తెలిపారు మీరు చేసిన పుణ్యమే మిమ్మల్ని కాపాడిందని పరోపకారం మహాధర్మంగా భావించే మీ లాంటి వారికి భగవంతుడు ఏమీ కానివ్వరనీ,వీలైనంత త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రం లోకి తిరిగి రావాలని కాంక్షించారు చంద్రశేఖర్ రెడ్డి గారి నివాసం లో వీరితోపాటు ప్రమాద స్థలం లో సహాయక చర్యలు చేసిన ప్రశాంత్ గౌడ్,మస్తాన్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే ప్రారంభం

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం కులగణన సర్వే ప్రారంభమైంది. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. సర్వర్ సక్రమ ంగా పని చేయకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. ఒక కుటుంబాన్ని సర్వే చేసేందుకు సుమారు గంట సమయం పడుతుందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నేలటూరు, గన్నేపల్లి గ్రామాల్లో జరుగుత ఉన్న సర్వేను ఈవోపీఆర్డీ మల్లికార్జున తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు

## బై పాస్ బస్సు సర్వీసులు

**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి నెల్లూరు సెక్టార్లో తిరిగే పలు బస్సు సర్వీసులను సంగం ఊర్లోకి వెళ్లకుండా బైపాస్ మీదుగా నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో ప్రయాణికుల విజ్ఞప్తి ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకొన్నామన్నారు. ఈనెల 22వ తేదీ నుంచి ఉదయగిరి నుంచి నెల్లూరు వెళ్లే ఉదయం 6.30, 8.30, 11,30, వ విద్యాహ్నం 180, 2.30, సాయంత్రం 5.30 గంటలకు, అలాగే నెల్లూరు నుంచి ఉదయగిరికి వచ్చే ఉదయం 7, 7.45, 9:30, 1030, 11.30, మధ్యాహ్నం 2, 3.30. సాయంత్రం 5 గంటలకు బస్సులు సంగం బైపాస్ మీదుగా వస్తాయ ఉన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఠాగూర్ లో. బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్.** నేషనల్ యూత్ డే వారోత్సవాల్లో భాగంగా

నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి సహకారంతో హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఠాగూర్ పాఠశాల ఆవరణంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా బాలబాలికలకు వక్తృత్వపు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు వక్తృత్వపు పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి కె మోహన్ నరేంద్ర రెండో బహుమతి వి య సీత మూడవ బహుమతి ఎస్ డి సుహానా కన్సోలేషన్ బహుమతులు ఎన్ సంజన పి సుస్మిత సిహెచ్ హాసిని లకు అందజేశారు ఠాగూర్ పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా ఎన్ వై కే కోఆర్డినేటర్ డాక్టర్ మహేంద్ర రెడ్డి బాల్య వివాహాలపై ఉదాహరణలతో కూడిన అవగాహన కార్యక్రమం చేశారు పాఠశాల డైరెక్టర్ కె దొరస్వామి రెడ్డి హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు బాల్య వివాహాలను గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు గురించి బాల్య వివాహాల వలన నష్టాలను విద్యార్థులకు వివరించారుహెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైయస్సార్ కళ్యాణమస్తు షాది తోప లాంటి ప్రభుత్వ పథకాలు ఉన్నాయని బాల్య వివాహాలు జరిగేటప్పుడు 1098 కి తెలియజేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి



**వింజమూరు మేజర్ న్యూస్** అంగన్వాడీ కార్యకర్తల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు యూనియన్ నాయకు రాలు శారదా తెలిపారు శుక్రవారం ఐ సి డి ఎస్ సిబ్బంది కార్యకర్తలు సహాయకులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మె 39వ రోజున కొనసాగిందన్నారు అంగన్వాడీ కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వచ్చి ఆయన విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని తెలిపారు మాపై ఎస్మా చట్టం ప్రయోగించడం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు అంగన్వాడీల ఆవేదనను బాధలను అర్థం చేసుకోలేని ప్రభుత్వ పెద్దలు చులకనగా మాట్లాడడం సబబు కాదని తెలిపారు రానున్న ఎన్నికల సంగ్రామంలో పార్టీకి గుణపాఠం చెబుదామని హెచ్చరించారు గతంలో పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అనేకమార్లు విన్నవించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె అనివార్యమైందని తెలిపారు అంగన్వాడీలు ఎంతో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వ స్పందించకపోగా కవ్వింపు చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు వెంటనే ఈ ప్రభుత్వం స్పందించి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో జి చంచల్ బాబు యాదవ్ రేవులూరి వెంకటేశ్వర రెడ్డి అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు తదితరులున్నారు

# కులగణన పారదర్శకంగా నిర్వహించాలి

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో కుల గణనకార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సర్పంచి నల్లగొండ సుజనా తెలిపారు శుక్ర వారం నుండి ప్రారంభమైన కుల గణన కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం ఇంటింటి సర్వే ద్వారా కులాల వారీగా వివరాలు కుటుంబంలో ఎంతమంది ఉంటున్నది తదితర వివరాలను సేకరించాలన్నారు బయోమెట్రిక్ ద్వారా కుటుంబ పెద్ద అటెంటికేషన్ తీసుకోవాలన్నారు అనంతరం పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమైన ఈ సర్వే 28వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఎక్కడ లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు కుల గణన సర్వేలో వ్యక్తులు వెల్లడించిన వివరాలు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది నమోదు చేసుకుంటారని తెలిపారు ఎటువంటి ఆధారాలు కూడా అడగరనితెలిపారు ఈ సర్వే సమాచారం గోప్యతకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు వీటితోపాటు



నో క్యాస్ట్ కేటగిరీలు కూడా సేకరించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఉన్నారు



# సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవతం చేయాలి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేటలో ఈ నెల 21 వ తేదీ ఆదివారం నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. బస్సు యాత్ర విజయవంతం చేసేందుకు నాయుడుపేటలో శనివారం ఎమ్మెల్యే నివాసంలో ఉదయం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. బస్సు యాత్రను పార్టీ శ్రేణులంతా ప్రతిష్టత్మాకంగా తీసుకుని భాద్యతలు తీసుకోవాలని కోరారు.

## ఆత్మకూరులో కులగణన సర్వే ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి మొదలైన కుల గణన సర్వే ఆత్మకూరు మండలంలోని 11 గ్రామ సచివాలయాలకు సంబంధించి 171 వాలంటీర్ల క్లస్టర్లలో శుక్రవారం ప్రారంభమైనదని ఎంపీడీవో పి. ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. ఈ సర్వేలో కుల, ఆర్థిక సామాజిక అంశాలు వాలంటీర్ యాప్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు.వాలంటీర్ తో పాటు సచివాలయ సిబ్బంది కూడా సర్వే నిర్వహణ లో పాల్గొనవలసి ఉందని తెలిపారు. ఈ సర్వే సులభంగా అర్థమయ్యే అంశాలతో త్వరితగతిన పూర్తిచేసే విధంగా యాప్ రూపొందించారని ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. సర్వే సిబ్బందికి ఎటువంటి డాక్యుమెంట్స్ చూపించనవసరం లేదని మౌఖికంగా తెలియజేసిన అంశాలను మాత్రమే నమోదు చేస్తారని ఎంపీడీవో తెలిపారు. ఈ సర్వే కు అందరూ సహకరించాలని ఐజాక్ ప్రవీణ్ కోరారు.

## భావితరాల భవిష్యత్తులక్ష్యంగా నరేంద్రమోడీ నిరంతరకృషి





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** దేశంలో భావితరాలకు బంగారు భవిష్యత్తు కల్పించాలన్న లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిరంతరం కృషిచేస్తున్నారని బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండు వద్ద కమీషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులతోపాటు బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, సీనియర్ బిజెపి నాయకుడు, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, బిజెపి నాయకుడు కరటంపాటి సుధాకర్, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి కంది మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. మన రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం నరేంద్రమోడీ అనేక పథకాలు అమలుచేస్తున్నారని, వందలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈపథకాలన్నింటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరూ వినియోగించుకోవాలన్న లక్ష్యంగా వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. మన నియోజకవర్గంలో అధికారులు ఊరూవాడా ఈకార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్నిరంగాల్లో, అన్నిశాఖల్లో అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రజలంతా ఈపథకాలను గురించి అవగాహన పెంపొందించుకోవాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గురించి అధికారులు వివరించారు. ఈసందర్భంగా కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను వివరించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, అభిమానులు, అధికారులు, సచివాలయాల సిబ్బంది , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలపట్ల కక్షసాధింపువిడనాడాలి





### -కోర్కెలు ఆమోదించాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కక్షసాధింపు విడనాడాలని, న్యాయమైన కోర్కెలను ఆమోదించి సమ్మె విరమింపజేయాలని యూనియన్ నాయకులు, సిపిఎం నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 39వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. విజయవాడలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసిన అంగన్‌వాడీలు నివాళులర్పించి తమ న్యాయమైన కోర్కెలను ఆమోదించేలా ప్రభుత్వానికి మంచి బుద్ధి కల్గించాలని వారు కోరుకున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు, సిపిఎం నాయకులు ఆత్మకూరు నాగయ్య, కె.డేవిడ్‌రాజు తదితరులు ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సమస్యలు పరిష్కరించకుండా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఎస్మాచట్టం ప్రయోగించడం, షోకాజ్‌నోటీసులు జారీచేయడం, ఉద్యోగాలను ఊడబెరుకుతామని హెచ్చరికలు చేయడం తదితర విదాలుగా ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ



పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని తదితర డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు స్వాగతం పలికిన "ఆనం", "కిలారి"





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరిలో "రాకదలిరా" కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వెంకటగిరి శాసనసభ్యులు, ఆత్మకూరునుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయున్నారని భావిస్తున్న ఆనం రామనారాయణరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద రామనారాయణరెడ్డి చంద్రబాబునాయుడుకు ఎదురేగి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. బహిరంగసభలో చంద్రబాబునాయుడు ప్రసంగంలో ఆనం రామనరాయణరెడ్డి కుటుంబ ప్రాధాన్యత, గతంలో ఎన్టీయార్, వైఎస్ఆర్,కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్య మంత్రి వర్గాల్లో మంత్రిగా పనిచయడం, ఎమ్మెల్యేగా వెంకటగిరికి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజావసరాలు, సమస్యలు పరిష్కరించడంలో, మాఫియాలను నిరోధించడంలో ప్రభుత్వ వైఖరిని అధికారపార్టీలోనే ఉన్న రామనారాయణరెడ్డి వ్యతిరేకించిన తొలినేతఅని, ప్రభుత్వ పాలనావిధానాలు నచ్చక పార్టీకి దూరం కావడం తదితర అంశాలను గురించి ప్రస్థావించి రామనారాయణరెడ్డిని కొనియాడారు. ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు, ఆనం ముఖ్యఅనుచరనేత కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు కూడా హెలిపాడ్‌వద్ద చంద్రబాబుకు ఎదురేగి స్వాగతం పలికారు. ఆయన చంద్రబాబునాయుడును శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకగా సుబ్రహ్మణ్యంనాయుడు భుజం తట్టిన చంద్రబాబు రానున్న ఎన్నికల్లో ఆత్మకూరులో తెలుగుదేశం విజయానికి పట్టుదలగా కృషిచేయాలని సూచించారు.

## కరటంపాడులో బ్యాంక్ ఏర్పాటు చేయాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలంలో పెద్ద గ్రామాల్లో ఒకటిగా, పలు గ్రామాలకు కూడలిగా ఉన్న కరటంపాడులో ఒక బ్యాంక్ ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్థులు కోరుతూనే ఉండగా వారికి కంఠశోషే మిగిలింది తప్ప కోరిక మాత్రం నెరవేరలేదు. మండలంలోని వాసిలిలో ఒక ఏపిజిబ్యాంక్ ఉండగా మహిమలూరు, అప్పారావుపాళెంలలో కూడా ఏర్పాటు చేశారు. ఆబ్యాంక్ అధికారులకు పలు దపాలు కరటంపాడులో బ్యాంక్ ఆవశ్యకతను వివరించి ఒక శాఖను ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన నాయకులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, దావా పెంచలరావు, పఠాన్ సాబ్జాన్‌ఖాన్, ఉంటా దొరస్వామి తదితరులు కోరారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు అధికారులను కూడా అప్పట్లో కలిసి విన్నవించారు. కరటంపాడు గ్రామం సాతానుపల్లి,రామాపురం,శ్రీనివాసపురం మజరాలు కలిగి ఉంది. ఆరవేడు, ఆరవేడుజంగాలపల్లి, బి.చిరువెళ్ళ, బసవరాజుపాళెం, తదితర గ్రామాలకు కూడలికేంద్రంగా ఉంది. ఒక ఉన్నత పాఠశాల, ఒక పశువైద్యకేంద్రం, ఒక సబ్‌పోస్టాఫీస్, ఐదు ప్రాథమిక పాఠశాలలు కలిగి ఉండడంతోపాటు గార్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక వైద్యశాల కూడా ఉంది. అనేక పొదుపులక్ష్మి సంఘాలున్నాయి.

## జాయింట్ కలెక్టర్ ని కలిసిన పంగా.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి అభిమాని పంగా వెంగల్ రెడ్డి బృందం గురువారం చిత్తూరు క్యాంప్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాస్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం శాలువా కప్పి సత్కరించారు.అనంతరం సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## రంగాల విగ్రహ ప్రతిష్టకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ పది లక్షల భారీ విరాళం.



**కావలి మేజర్ న్యూస్:** పట్టణంలో కాపు నాయకుడు కాంగ్రెస్ పార్టీ కి అత్యంత ఆప్తుడు వంగవీటి మోహన రంగా విగ్రహ ప్రతిష్టకు 10 లక్షల రూపాయల విరాళాన్ని పసుపులేటి సుగుణమ్మ ప్రకటించారు. కాపు ఆడపడుచుగా విగ్రహ ప్రతిష్టకు తనవంతుగా 10 10 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించడం తనకు ఆనందంగా ఉందన్నారు. కావలి పట్టణంలో జరిగే వంగవీటి రంగా విగ్రహ ప్రతిష్టాపనకు కమిటీ సమావేశంలో శుక్రవారం సుగుణమ్మ పాల్గొని కమిటీ వారికి ఈ భారీ విరాళాన్ని అప్పటికప్పుడు ప్రకటించారు. అవసరమైతే విగ్రహ ప్రతిష్టకు మరో 10 లక్షలు కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే కాపు భావనకు కళ్యాణ మండపాల నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. కాపు ఆడపడుచులుగా కాపుల సంక్షేమం కోసం అన్ని విధాల తాను కృషి చేస్తానని పసుపులేటి సుగుణమ్మ తెలిపారు. భారీ విరాళాన్ని ప్రకటించి కాపు భవన్ కళ్యాణ మండపాల నిర్మాణానికి సహకరిస్తానని, కాపుల సంక్షేమానికి అన్ని విధాల ముందు ఉంటానని పసుపులేటి సుగుణమ్మ చెప్పడంతో కాపు సంక్షేమ సంఘం నేతలు శుభపరిణామని తమ హర్షం వ్యక్తం చేశారు. స్వార్ధంగా పసుపులేటి కుటుంబ సభ్యులు ట్రస్ట్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు సేవలు కొనియాడారు.

## చంద్రబాబుకు చిరు సత్కారం - పనబాక దంపతులు, చంచల బాబు యాదవ్



**వెంకటగిరి, మేజర్ న్యూస్** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం వెంకటగిరిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, టిడిపి నాయకులు పనబాక కృష్ణయ్య, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రబాబు యాదవులు హాజరయ్యారు. అనంతరం చంద్రబాబుకు శాలువాతో సత్కరించారు.

# ఎంపీ గురుమూర్తి చొరవ.నెరవేరిన దశాబ్దాల కల!



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి కృషితో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల దశాబ్దాల కల నెరవేరింది. తిరుపతికి సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ ( సి జి హెచ్ ఎస్ ) వెల్నెస్ సెంటర్ మంజూరైంది. ఈ సెంటర్ ఏర్పాటుకు భవనం ఎంపిక కోసం హైదరాబాద్ నుంచి సీజీహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మయ్య, ఆయన బృందం అక్కడికి వెళ్లింది. తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తితో చర్చించిన అనంతరం ఆ బృందం నగరంలోని పలు ఆస్పత్రులు, కేంద్ర ప్రభుత్వ భవనాలను పరిశీలించారు.కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 24 విభాగాల వర్కింగ్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్య కేంద్రం లేదు. తిరుపతిలో ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వంతో పలు దఫాలు చర్చించారు. సెంట్రల్ గవర్నమెంట్ రిటైర్డ్ అండ్ సర్వింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కోఆర్డినేషన్ కన్వీనర్లు దామోదరం, రంగయ్య సహకారంతో హెల్త్ కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతను కేంద్రానికి ఎంపీ వివరించారు. తిరుపతి పరిధిలో కేంద్ర ప్రభుత్వ పరిధిలో వివిధ శాఖలకు సంబంధించి 15 వేల మంది రెగ్యులర్, రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలకు ప్రయోజనం కలిగించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తిరుపతిలో సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ ( సి జి హెచ్ ఎస్) వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్యారోగ్యశాఖ ముందుకొచ్చింది. ఈ కేంద్రాన్ని తిరుపతిలో ఏర్పాటు చేసే నిమిత్తం భవనాల పరిశీలనకు హైదరాబాద్ నుంచి సీజీహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మయ్య, ఆయన బృందం అక్కడికి వెళ్లింది. నగరంలోని బీఎస్ఎన్ఎల్ భవనం, పద్మావతి ఆస్పత్రి, అలాగే రుయా, ఈఎస్ఐ ఆస్పత్రులను పరిశీలించారు. ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయమై ఉన్నతాధికారులు తుది నిర్ణయం తీసుకోనున్నారు.ఈ హెల్త్ సెంటర్ ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య పరీక్షల కోసం బెంగళూరు, చెన్నై తదితర సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోతుంది. తిరుపతిలో సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సి జి హెచ్ ఎస్) వెల్నెస్ సెంటర్ ఏర్పాటుతో రాయలసీమ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వైద్యం అందుబాటులోకి రానుంది.

# స్వర్ణముఖినదిలో కనుల పండుగగా ముగిసిన ఏటి పండుగ సంబరాలు







**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు నాయుడుపేట పట్టణంలోని స్వర్ణముఖి నదిలో జరిగిన ఏటి పండుగ సంబరాలు చివరి రోజైన గురువారం అలరించి అంబరాన్ని అంటాయి.బుల్లితెర సినీ నటులు, వివిధ కళాకారులతో నిర్వహించిన సాంస్కృతికా కార్యక్రమాలు పట్టణ ప్రజలను అలరించాయి. నాయుడుపేట మున్సిపాలిటీ వారు నిర్వహించిన చివరి రోజు ఏటి పండుగ సంబరాల్లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. సంస్కృతి సంప్రదాయాలను తెలియజేస్తూ, పట్టణ ప్రజలను అలరిస్తూ నాయుడుపేట మున్సిపాలిటీ పాలకవర్గ,అధికార యంత్రాంగాన్ని ఎమ్మెల్యే సంజీవయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,వైసిపి తిరుపతి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్,వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,సీనియర్ వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక,వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు దారా రవి, కావేరిపాకం అశోక్ కుమార్, షేక్ షబ్బీర్ ,పాలేటి నాగార్జున,చదలవాడ కుమార్, సూళ్లూరుపేట ఎంపీపీఅనిల్ రెడ్డి, మాజీ ఎన్ టి సి బి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మావులపాటి మహేష్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, వైసిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి ఈదారత్నశ్రీ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పాదర్తి హరినాద్ రెడ్డి, వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, అన్నమేడు చంద్రారెడ్డి,షేక్ రహంతుల్లా,చేవూరు చెంగయ్య, చెందేటి వెంకటేశ్వర్లు,పేర్నాటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో పడకేసిన పారిశుధ్యం...పట్టించుకోని అధికారులు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మున్సిపల్ అధికారులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో రోజు రోజుకి పెరుగుతున్న జనాభాతో పాటు పారిశుద్ధ్య0 ,డ్రైనేజీ వ్యవస్థ ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తుంది. అధికారులు మాత్రం వారి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ... వచ్చామా... వెళ్ళామా... నెల జీతం తీసుకున్నామా అనే ధోరణిలోని అధికారం యంత్రాంగం వ్యవహరిస్తుందని కావలి పట్టణ ప్రజలు తమ ఘోషను వ్యక్తపరుస్తున్నారు. కావలి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా ఉందో అనేదానికి కావలి డ్రైనేజీలు దగ్గర కనిపించే వ్యర్థాలను, తిరిగే పందులను చూస్తే కావలి పట్టణము ఎంత పరిశుభ్రంగా ఉందో ప్రజలకు అర్థమవుతుంది. ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో నిధులు విడుదల చేస్తూ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి పట్టణాన్ని కనక పట్టణంగా చేస్తానని ఒకపక్క ప్రభుత్వంప్రచారం సాగిస్తున్నప్పటికీ, ఎన్నో సభల్లో ప్రసంగాలు చేసినప్పటికీ అధికారులైతే ఆ మాటలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని, కావలి పట్టణంలో ఒక చర్చ విస్తృతంగా సాగుతుంది. కావలి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ వెలగడం లేదు కావలిలో రాత్రి అయితే మెయిన్ రోడ్డు అంధకారమే, అయితే దానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ సొమ్మును వృధా చేస్తూ ఇంకొక లైట్లు ఏర్పరచడం మీద కూడా ప్రజలు పెదవి విరుస్తున్నారు. కాలిపోయిన లైట్ల స్థానంలో కొత్త లైట్లు అమర్చేది పోయి నూతనంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు అనేందుకు ఇదొక ఉదాహరణ గాప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనాపటికి కావలి మున్సిపల్ కమిషనర్ కొత్తగా బాధ్యతలు తీసుకున్న తరువాత కావలి పట్టణము కనకపట్నం సంగతి ఏమో.. కానీ మురికి పట్టణముగా తయారైందని చెప్పడంలో సందేహమే లేదు... గడపగడప కు మన ప్రభుత్వ కార్యక్రమంలో పట్టించుకున్న మున్సిపల్ అధికారులు ఇప్పుడైతే ఆ ప్రాంతాలను అసలు పట్టించుకోవడంలేదని సర్వత్ర విమర్శఉంది. కావలి మున్సిపల్ కమిషనర్ ఇప్పటికైనా బాధ్యతగా ప్రవర్తించి కావలి పట్టణంలో వ్యర్థాల వలన ప్రజలకు కలుగుతున్న దుర్వాసన వలన వ్యర్థాల వలన ప్రజలకు వ్యాధులు ఇబ్బందులు కలగ కుండా ఎప్పటికప్పుడు పరిస్థితుల్ని సమీక్షిస్తూ ఆరోగ్యవంతమైన పట్టణముగా స్వచ్ఛ ఆంధ్ర ,అంటూ ఒక ప్రక్క ఇలా మురికి వ్యర్థాలతో ప్రజలకు దర్శనమిచ్చే కావలి పట్టణంగా కాకుండా క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండే కనక పట్టణంగా ఉండేందుకు విధాల చర్యలు తీసుకోవాలని కమిషనర్ పారిశుద్ధపైన శ్రద్ధ

## నెల్లూరు సిటీ సన్నాయి పవన్,సాజిత్,బలరాం, రోషన్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది యువత జనసేన పార్టీ లో చేరింది



**నెల్లూరు మేజర్ న్యూస్** ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జనసేన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున ప్రతి గడపకు పవన్ కళ్యాణ్ పార్టీ నిర్ణయాలు తీసుకు వెళ్ళ వలసిందిగా పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అంతా కూడా పవన్ కళ్యాణ్ వెనుకే నడుస్తుంది రానున్న ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం ఏర్పడుతుంది పవన్ కళ్యాణ్ పై కపట బుద్ధితో లేనిపోని ప్రచారాలు చేసి మిత్రపక్షలకు తగులు పెట్టి వైఎస్ఆర్సిపి నాయకులు ఆనంద పడుతున్నారు విష ప్రచారం అంతా కూడా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా నుంచి రావడం గమనించదగిన విషయం అందరికీ రాజ్యాధికారం రావాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ గారి గురించి మీరు ఎన్ని పన్నాగాలు పన్నినా ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు నాలుగు సంవత్సరాల మీ పాలన లో అనుభవించిన బాధలు కష్టాలు మరచిపోలేదు అందరూ కూడా పవన్ కళ్యాణ్ తో నడవడానికి సిద్ధంగా ఉన్నారు వారి నిర్ణయం ఏదైనా కూడా మేమంతా నమ్మండి నడవండి పవన్ కళ్యాణ్ తో అనే నిదానంతో సార్వత్రిక ఎన్నికల్లో జనసైనికులు అందరూ కూడా ఏ నియోజకవర్గాలు ఎవరిని ప్రకటించిన కూడా ప్రతిగడపతో జనసేన కండువా మరియు జండాలతో పాల్గొని ప్రజా ప్రభుత్వానికి ఏర్పాటు కు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,షాజహన్, సన్నాయి పవన్,సాజిద్, రోషన్,బలరాం తదితరులు పాల్గొన్నారు..

## ఆదిశంకరలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్ .** వాహనాలు నడిపే డ్రైవర్లు ప్రతి మూడు నెలలకోసారి తప్పనిసరిగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేయించుకోవాలని గూడూరు రోడ్డు రవాణా శాఖ అధికారి జీ. ఆదినారాయణ సూచించారు. శుక్రవారంసాయంత్రంగూడూరు జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం బస్సు డ్రైవర్లు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలన్నారు. బస్సులో ప్రయాణించే సమయంలో విద్యార్థులుకిటికీలలో తల,చేతులు పెట్టకూడదన్నారు. డ్రైవర్లు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తప్పనిసరిగా హెల్త్, అడ్రస్ కు సంబంధించిన కార్డులు వారి వద్దనే ఉంచుకోవాలన్నారు. ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్, కార్బన్ డైయాక్సైడ్ సిలిండర్ సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతినెలా వాటి సామర్థ్యాన్ని పరీక్షించాలన్నారు. వాహనాలను అపరిమిత వేగంతో నడపకూడదన్నారు. తల్లిదండ్రులు ప్రతినెలా ఒకసారి కళాశాల యాజమాన్యంతో సమావేశమై విద్యార్థుల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలు కండిషన్ లో ఉండేలా కళాశాల యాజమాన్యం, డ్రైవర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆదిశంకర కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏ. మోహన్, ప్రిన్సిపల్స్, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ పేట తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



## 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పెద్దబ్బీపురం వీఆర్ఓ

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో మండలంలోని పెద్దబ్బీపురం గ్రామ వీఆర్వో ఎం హాజరత్తయ్య 20వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఏఎస్ పేట మండలంలోని పెద్దబ్బీపురం గ్రామానికి చెందిన మలిశెట్టి చంద్రభూషణరావు అనే రైతు గ్రామంలోని తనకు చెందిన పొలానికి ముటేషన్ (అడంగల్ లో పేరు మార్పునకు) దరఖాస్తు చేసుకున్నాడని తెలిపారు అయితే వీఆర్వో హాజరత్తయ్య అడంగల్ లో పేరు మార్పు చేయాలంటే 40 వేల రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బాధితుడు చంద్రభూషణరావు తెలిపారు అందులో భాగంగా 20వేల రూపాయలను తొలుత అడ్వాన్సా లంచం ఇచ్చినట్లు బాధితుడు తెలిపారు దాంతో అక్కడే కాపు కాచి ఉన్న ఏసీబీ అధికారులు కార్యాలయం లోపలికి వెళ్లి బాధితుడు విఆర్ఓకు అందజేసిన నగదును స్వాధీరపరచుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు

**రైతు చంద్రభూషణరావు ఆవేదన**

తనకు చెందిన పొలానికి అడంగల్ లో పేరు మార్పు కోసం గత మూడు నెలలుగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోకుండా సర్దిచెప్పి పంపుతున్నారని బాధితరైతు ఫిర్యాదుదారుడు మలిశెట్టి చంద్రభూషణరావు ఆవేదన వ్యక్తం చేశాడు బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పెద్దబీపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సుబ్బమ్మకు



ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కుమారుడైన కోటేశ్వరరావు ప్రభుత్వ ఉద్యోగులుగా రిటైర్డ్ అయ్యారు కాగా రెండోవాడైన చంద్రభూషణరావు మదనపల్లిలో నివసిస్తున్నారు కుమారులు ఇద్దరికీ సుబ్బమ్మ తన ఆస్తి నుంచి ఒక్కొక్కరికి రెండు ఎకరాలు రాసి ఇచ్చారు చిన్న కుమారుడు చంద్రభూషణరావుకు చెందిన రెండే ఎకరాలను కోటేశ్వరరావు స్వాధీనం చేసుకొని తన పేరున రికార్డులలో మార్పించుకొని ఉన్నారు విషయం తెలుసుకున్న తమ్ముడు అన్నతో తన పొలం తనకు ఇచ్చేయమని ఎంత చెప్పినా వినకుండా మన ఇద్దరి భూమి నాలుగు ఎకరాలు వేరే వారికి విక్రయిస్తామని చెప్పడంతో పొలం తానే కొనుక్కుంటానని చెప్పి అన్నకు చెందిన రెండు ఎకరాల పొలమును 1,80,000 కొనుగోలు చేసినట్లు తెలిపాడు ఆ డబ్బును తన కుమార్తె అకౌంట్ నుంచి అన్న అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయించినట్లు పేర్కొన్నాడు తాను కొన్న పొలాన్ని సుమారు 5 లక్షల రూపాయల మేర ఖర్చు చేసి బాగు చేసుకున్న నని తెలిపాడు అయితే కొంతకాలం తర్వాత తన రెండు ఎకరాలను తనకు ఇవ్వాలని అన్న అడ్డం తిరిగినట్లు పేర్కొన్నాడు అలాగే రెవెన్యూ కార్యాలయంలో తనకు చెందిన పొలాన్ని అడంగల్ లో పేరు మార్చవద్దని వీఆర్వో కి చెప్పి నిలిపివేయించినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు తాను కొనుగోలు చేసిన డాక్యుమెంట్లతో విఆర్ఓ హాజరతయ్యా ను పలుమార్లు కలిసి అన్న పేరును మార్చి అడంగల్ లో తన పేరును ఎక్కించాలని కోరిన విఆర్ఓ వినలేదని చివరకు పొలం ముటేషన్ పాసు పుస్తకాల కోసం వీఆర్వో ఒక్కో ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున డిమాండ్ చేసినట్లు రైతు వాపోయాడు అంతా ఇవ్వలేనని తెలిపిన చివరకు 40 వేల రూపాయలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపాడు అందులో 20 వేల రూపాయలను శుక్రవారం అడ్వాన్సా ఇస్తానని చెప్పి ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిపాడు దాంతో ఏసీబీ డిఎస్పి మోహన్ సిఐలు విజయ్ కుమార్ ఆంజనేయుల రెడ్డి శ్రీనివాసులు కిరణ్ సిబ్బందితో కలసి వచ్చి తహసిల్దార్ కార్యాలయం వద్ద కాపు కాచి 20వేల రూపాయలులంచం తీసుకున్న విఆర్ఓ హాజరత్ అయ్యాను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు తాను ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం న్యాయంగా భావిస్తున్నట్లు రైతు తెలిపాడు

## పేదలకు మెరుగైన వైద్యం అందించడానికే జగనన్న ఆరోగ్య సురక్ష-ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి.

**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి,అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలందరికీ మెరుగైన వైద్యం అందుతుందని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం పూడేరు సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా అనేక రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని నెల్లూరు, తిరుపతి లలోని ప్రధాన ప్రభుత్వ వైద్యశాలకు తరలించి శశిర చికిత్సలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూడేరు సర్పంచ్



శాంతమ్మ, కార్యదర్శి సాయి,వైస్ సర్పంచ్ కిరణ్,డాక్టర్స్ వికాస్,నవ్య, తనూజ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ పర్యటన.

**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలంలోని సుందరగిరివారికండ్రిక ,జి బి కండ్రిక, సాధన వారి పాలెం,నాగలవరం గ్రామాలలో శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ ఆద్వర్యంలో బోగోలు మండల అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు యాదవ్ బిజెపి నాయకులు విస్తృత పర్యటన చేశారు. ఆయా గ్రామాల్లోని ముఖ్య నేతలను కలసి రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై చర్చించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి నిర్ణయించిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆ గ్రామాలలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ దేశానికి నరేంద్ర మోడీ నాయకత్వం చాలా అవసరమని ఆయన ఉంటేనే దేశం,రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం వారి స్టిక్కర్లను వేసుకొని ప్రచారం చేసుకోవడం ప్రజలందరూ గమనించాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో దేశంలో రాష్ట్రంలో బిజెపిని గెలిపించాలని కోరారు.



## ఎట్టకేలకు 11 నెలల తర్వాత ఏఎస్ పేట దర్గాలో హుండీ లెక్కింపు



**అనుమ సముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాలోని హుండీలను రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం వక్ఫ్ బోర్డ్ రెవిన్యూ అధికారుల సమక్షంలో లెక్కింపును ప్రారంభించారు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ దర్గా పాలన వ్యవహారాలు చేపట్టి 11 నెలలు అవుతుందని ఈ 11 నెలలలో మొత్తం 14 హుండీలు చిన్నవి పెద్దవి నిండి ఉన్నాయని అందులో ఈరోజు రెండు హుండీలను ఓపెన్ చేసి లెక్కింపును ప్రారంభించామని హుండీలన్నీ పూర్తయ్యేవరకు లెక్కింపు కొనసాగుతుందని దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ తెలిపారు లెక్కింపు ద్వారా వచ్చే నగదును పంచ నామాలు రాసి దర్గా ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు లెక్కింపులో స్థానిక తహసీల్దార్ పి లక్ష్మీనరసింహం, దర్గా సజ్జాద నషిన్ హాఫీస్ పాషా దర్గా ఈవో 2 షేక్ షరీఫ్, స్టేట్ సూపర్డెంట్ లు షేక్ ఇబ్రహీం, షేక్ గౌస్ మహియుద్దీన్, నెల్లూరు ఒంగోలు ఇన్స్పెక్టర్లు ఖుదావన్ అహ్మద్ భాషా, ఆర్ఐ రవితేజ, సర్పంచ్ జిలాని భాష, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష, ఎంపీటీసీ బిట్ 2 షేక్ అప్జల్, గ్రామస్తులు పాల్గొనగా స్థానిక ఎస్ ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

## రా కదలిరా బహిరంగ సభలకు భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు .



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్** .వెంకటగిరి పట్టణంలో శుక్రవారం టిడిపి అద్వర్యంలో తలపెట్టిన రా కదిలి రా కార్యక్రమానికిపార్టీనాయకులు,కార్యకర్తలు,ప్రజలు విరివిగా తరలి వెళ్ళారు.మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు సభకు రావడంతో అన్నీ ప్రాంతాల నుండి జన సమీకరణ చేశారు.ఈ క్రమంలో భాగంగా గూడూరు ప్రాంతం నుండి మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ అద్వర్యంలో విరివిగా తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ.నియోజక వర్గం నుండి 15వేల మందితో సభకు బయలు దేరామన్నారు.టిడిపి అధికారంలోకి వస్తే గూడూరు నియోజక వర్గాన్ని గతంలో మాదిరిగానే నెల్లూరు జిల్లాలో ఉంచాలని కోరుతామని ఆయన వివరించారు.ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్,బిల్లు చెంచు రామయ్య,శివకుమార్,రహీమ్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో అధికారులు సమావేశం

**పెళ్ళకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని పునబాక రైతు భరోసా కేంద్రం నందు జిల్లా వనరుల కేంద్రం వారు ఆత్మ అను పేరు గల పథకంలో భాగంగా పునబాక గ్రామ పంచాయతీలోని వరిసాగు చేస్తున్న రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహాయ వ్యవసాయ సంచాలకులు కె లక్ష్మి దేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ వరిసాగులో వేయవలసిన ఎరువుల వాడకం పోటాష్ ఉపయోగాలను గురించి రైతులకు వివరించారు. అదేవిదంగా వరి ని ఆశించు పురుగులు తెగుళ్లు వాటి నివారణ చర్యలు గురించి తెలియచేసారు.అనంతరం వారు పంట పొలాలను పరశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె శ్రీనివాసులు,మండల వ్యవసాయ అధికారి జి. ప్రవీణా, వి ఏ ఏ గంజి దినేష్, పంచాయతీ సెక్రటరీ యాస్మిన్, సచివాలయ కన్వీనర్ అట్ల కృష్ణయ్య, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలకు కోగిలి జట్టు ఎన్నిక.



**చిట్టమూరు మేజర్ న్యూస్** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా చిట్టమూరు మండలంలో నిర్వహించిన పోటీల్లో డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలకు కోగిలి జట్టు ఎంపికైంది.బుధవారం అరవపాలెం శ్రీ సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలో చిట్టమూరు, కోగిలి జట్ల మధ్య జరిగిన పోటీలలో కోగిలి జట్టు విజయం సాధించి డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విజయం సాధించిన కోగిలి జట్టును స్థానికులు,పలువురు అభినందించి,హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ తో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ భేటీ.



**గూడూరు, మేజర్ న్యూస్** నెల్లూరు లోని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి నివాసంలో శుక్రవారం ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి ని గూడూరు ఆర్డీవో మీసాల కిరణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. తమ కలయికలో రాజకీయ పరిణామాలు ఏమీ లేవని, మర్యాదపూర్వకంగానే కలిసినట్లు ఆర్డీవో కిరణ్ కుమార్ తెలిపారు. శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి ని నెల్లూరులోని ఎమ్మెల్సీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పలువురు రచయితలు రచించిన విలువైన పుస్తకాలను ఎమ్మెల్సీకి అందజేయడం జరిగింది అన్నారు.

## బాలికకు ఆర్థిక చేయూత



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా కు చెందిన పి శ్రీనిజ రాజ్యలక్ష్మి అనే బాలికకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శ్రీరామసేన అధ్యక్షుడు కొడవలూరు హరీష్ రెడ్డి, మహిళా సభ్యురాలు మల్లాపు కస్తూరి ఆన్లైన్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న శ్రీనిజ రాజ్యలక్ష్మి అనే బాలికకు ప్రవాస భారతీయ సోదరులు లోకేష్, సుచరిత్ లు సంస్థ ద్వారా ఆర్థిక చేయూతను అందించడం సంతోషకరమన్నారు. సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్న చిన్నారికి ఆర్థిక చేయూతను అందించిన దాతలు లోకేష్, సుచరిత్ లు అభినందనీయులని, వారికి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీరామసేన కార్యదర్శి పోలిపాటి శివకుమార్ ,తుమ్మ రాజేష్, వంజివాక సాయి భరత్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెం సీనియర్ నాయకులు పుల్లయ్య మృతి. పలువురు సంతాపం,నివాళి.



**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం,కోగిలి పంచాయతీ,గొల్లపాలెంకు చెందిన సీనియర్ నాయకులు ముమ్మడి (రమణయ్య) పుల్లయ్య (68) గురువారం సాయంత్రం మృతి చెందారు. శుక్రవారం గొల్లపాలెంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.స్థానికులు, బంధువుల కథనం మేరకు ఉత్సాహంగా,ఉల్లాసంగా, 6పదుల వయసులోనూ అందరితో కలుపుగోలుగా గడిపే పుల్లయ్య గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ,బీపీ లెవెల్స్ పడిపోవడంతో ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందినట్లు చెప్పారు.వ్యాపార,రాజకీయాలలో క్రియాశీలకంగా ఉండే పుల్లయ్య ఆకస్మిక మరణంపై పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి,నివాళులు అర్పించారు. కోగిలి పంచాయితీ రాజకీయాలలో క్రియాశీలకంగా పనిచేసి,పదవులు అలంకరించి,తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని నాయకుడిగా ఎదిగారు .పరిసర ప్రాంత రైతాంగంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వ్యాపారంలోనూ రాణించారు. సౌమ్యుడుగా,వివాద రహితుడుగా రాజకీయ, వ్యాపార రంగాల్లో ముద్ర వేసుకున్న పుల్లయ్య మృతి తీరనిలోటని పలువురన్నారు. పలువురు నాయకులు, బంధువులు,మిత్రులు ఆయన కుమారులను ఓదార్చి, పుల్లయ్య మృతికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

# సమాజ శ్రేయస్సుకు పత్రికలు కృషి చేయాలి.







## నేటీ దినపత్రిక సూర్య దినదినాభివృద్ధి చెందాలి-కట్టా సుధాకర్ రెడ్డి. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తున్న పాత్రికేయులకు అభినందనలు నాయుడుపేట జడ్పిటిసి కట్టా. జ్యోతి రెడ్డి.

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్ .**సమాజ శ్రేయస్సుకు పత్రికలు కృషి చేయాలనినేటి సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను పారదోలే విధంగా కృషి చేస్తూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తూ సమాజ శ్రేయస్సుకు పత్రికలు పాటుపడాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలో శుక్రవారం ఆయన నివాసంలో నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ను నాయుడుపేట జడ్పిటిసి కట్టా .జ్యోతి రెడ్డితో కలిసి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లా బ్రాంచ్ మేనేజర్ గా షేక్ నజీర్ భాషా ఆధ్వర్యంలో నేటి దినపత్రిక సూర్య దినదిన ప్రవర్తమానం చెందాలని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.నాయుడుపేట జడ్పిటిసి కట్ట జ్యోతి రెడ్డి మాట్లాడుతూ సూర్య దినపత్రిక దినదిన అభివృద్ధి చెంది ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలబడి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు దోహదపడాలనీ కోరారు. జర్నలిస్టులు వృత్తి నిబద్ధతతో కూడిన విలువలను కలిగి ఉండడం జర్నలిజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందవల్లి అగత్తేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కస్తూరయ్య. కట్టా. కోటారెడ్డి. కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ ఇంజనీర్ నవాజ్. మేనేజర్ షేక్ రఫీ. అకౌంటెంట్ నరేంద్ర. బత్తిన అల్లెయ్య. పసల పరన్నమయ్య. సూళ్లూరు పెంచలయ్య . తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభిప్రాయ సేకరణపై పాల్గొవాలి

## ... విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్ సీ) 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికపై ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. విజయన్ తెలిపారు. శుక్రవారం విద్యుత్ భవన్ లో వారు మాట్లాడుతూ విశాఖపట్నంలోని ఏపీఈఆర్సి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తారని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు షెడ్యూల్ ప్రకారం ఏపీఈఆర్సి వారు విచారిస్తారని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు తెలుపుటకు ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ కేంద్రమైన విద్యుత్ భవన్ నందు మరియు ఉమ్మడి జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాల్లోనూ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అవసరాన్ని బట్టి ఫిబ్రవరి 1 ఏపీఈఆర్సి వారు ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగిస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యుత్ టారిఫ్ పై తమ అభిప్రాయాలు తెలపాలని ఎస్.ఈ. కోరారు

# శుక్రవారం కూడా కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె.

**కావలి మేజర్ న్యూస్:**పట్టణంలో అంగన్వాడి టీచర్లు డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 39వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా ఈరోజు ఉదయగిరి కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు నాయకులు అంగనవాడి టీచర్లు, హెల్పర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకులు డి.రఘురామమ్మ ఈ.రమాదేవి మాట్లాడుతూ ,మా డిమాండ్లు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నామని ముఖ్యమంత్రి మా డిమాండ్లు పరిష్కారానికి చొరవ చూపటం లేదని మేము 39 రోజులుగా పోరాటం కొనసాగిస్తున్నామని ప్రభుత్వాన్ని మా డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్నామని అయినా ముఖ్యమంత్రి మా సమస్యలను పరిష్కరించడం లేదని అంబేద్కర్ ఆశయాలు అంటూ అబద్ధాలు చెబుతున్నాడని అంబేద్కర్ మహిళలను రోడ్లెక్కి పోరాటాలు చేసేటట్లు ప్రభుత్వాలను పరిపాలించమని చెప్పాడా... అని ప్రశ్నించారు అంబేద్కర్ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వాలు చేయూతన ఇవ్వాలని, కింద స్థాయిలో నివసించే పేద ప్రజలను సమాన స్థాయికి తీసుకురావాలని చెప్పాడని. ఇలా నిరంకుశంగా పరిపాలించమని చెప్పలేదని మన ముఖ్యమంత్రి అంబేద్కర్ ఆశయాలు అంటూ ప్రజలను మోసగిస్తున్నాడని మా సమస్యలు ముఖ్యమంత్రికి కనపడలేదా అని ప్రశ్నించారు. అక్కచెల్లెళ్లు పాలనైతే తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తెలియదా... సమస్యలపై పోరాడుతుంటే చెప్పిన హామీలను తుంగలో తొక్కేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నాడని నిజమైన అక్క చెల్లెళ్ల పాలన అయితే ముఖ్యమంత్రి మా డిమాండ్లు అన్నిటిని పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు మేము కూడా



అంబేద్కర్ ని ముఖ్యమంత్రి మా సమస్యలు పరిష్కరించేట్లు చూడయ్య అని కోరామని మా డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు

## వెంకటగిరి లో రా కదిలిరా చంద్రబాబు సభ కు వాకాడు నుంచి రెండు వేల మంది జన సమీ కరణ



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వెంకటగిరి లోశుక్రవారం జరిగే టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు "రా... కదలిరా" బహిరంగసభకు వాకాడు నుంచి తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు వాహనాలలో బయలు దేరి వెళ్లారు.ఈ సందర్భంగా టీడీపీ వాకాడు మండలం అధ్యక్షులు దువ్వూరు మధు రెడ్డి మాట్లాడుతూ వేంకటగిరి లో జరిగే నారా చంద్రబాబు నాయుడు భహిరంగ సభను జయప్రదం చేసేందుకు వాకాడు మండలం నుంచి రెండు వేల మంది ప్రజలతో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు బయలు దేరి వెళు తున్నామన్నారు.వై కా పా ప్రభుత్వం లో చేసిన అరాచక పాలన పై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్లమెంట్ కు ఒక చోట సభలు పెడుతున్నారన్నారు వీరితో పాటు టీడీపీ, జనసేన నాయకులు కృష్ణమూర్తి,వెంకటేశ్వర్లు,శివ కుమార్ తదితరులు వెళ్లారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు కావలి నుండి భారీగా తరలి వెళ్లిన ప్రజలు.





**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగ నిర్మాత రాబోవు తరాలకు ఆదర్శప్రాయుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 10 25 అడుగుల విగ్రహ ప్రతిష్టాపనకు శుక్రవారం విజయవాడలో ఆవిష్కరించనున్నారు పిలుపున మేరకు కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు అభిమానులు అంబేద్కర్ వారసులు వెళ్లారు. మొదటగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ మీద వ్రాసిన పాటకు నాయకులు కార్యకర్తలతో కలిసి సంతోషంతో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి డాన్సులు, స్టెప్స్ వేయడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే ఎమ్మెల్యే ప్రతాపరెడ్డికి ఎంత ప్రేమ ఉన్నదో ఈ ఒక్క విషయంలో నిదర్శనమైంది. ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ, భావితరాలకు ఆదర్శప్రాయుడు మరియు రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలు కొనసాగించేందుకు నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, యువత కూడా ఆయన ఆశయాల కు ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.